

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## అమరవీరుల చరిత్ర స్ఫూర్తిదాయకం

- వారి త్యాగం చిరస్మరణీయం
- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు సీఎం చంద్రబాబు నివాళి

2

# ఆందోళన వద్దు..ఆదుకుంటాం

## రైతులకు సీఎం చంద్రబాబు భరోసా

- అకాల వర్షాలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష
- 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని వివరించిన అధికారులు
- నష్టపోయిన రైతులకు సాయం అందించాలని సీఎం ఆదేశం
- ఇద్దరు రైతుల ఆత్మహత్యాయత్నంపై సీఎం ఆరా
- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆకాల వర్షాలు, వడగళ్ల వానలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. పలు జిల్లాల్లో జరిగిన పంట నష్టంపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్య సాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. మొత్తం 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో హార్టికల్చర్ పంటలకు నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. అకాల వర్షాలు, వడగళ్ల వర్షాలతో జరిగిన పంటనష్టం వివరాలను క్షేత్రస్థాయి పర్యటన ద్వారా పరిశీలించినట్లు సీఎంకు అధికారులు వివరించారు. వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### రైతుల ఆత్మహత్యాయత్నంపై సీఎం ఆరా

అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. జిల్లా అధికారులతో మాట్లాడిన ఆయన.. ఆ రైతులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. శనివారం కురిసిన వడగళ్ల వానతో పంట నష్టపోయిన అరటి రైతులు లక్ష్మీనారాయణ, చిన్న వెంగప్ప ఆత్మహత్యకు ప్రయత్నించారు. దీంతో వారిని హుటాహుటిన అనంతపురం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.




## పార్లమెంట్‌లో అరకు కాఫీ ఘుమఘుమలు

- ఫలించిన సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
- రెండు స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి
- నేడు ఏర్పాటు కానున్న స్టాళ్లు
- అరకు కాఫీ ప్రమోషన్‌కు ప్రణాళికాబద్ధంగా సీఎం కృషి

2




నార్నే రంగారావు జ్ఞాపకార్థం

## అన్న క్యాంటీన్‌కు రూ. కోటి విరాళం

- హైదరాబాద్ లో సీఎం చంద్రబాబుకు చెక్కు అందించిన కుటుంబ సభ్యులు
- ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి

2



## గాంధేయవాది కృష్ణభారతి మృతి తీరని లోటు

- ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం

2

# అందరి శ్రేయస్సు కోసం ప్రార్థించా

స్వర్ణ దేవాలయం సందర్శన మహా భాగ్యం - విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



3

# 27న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు

- విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో నిర్వహణ
- హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆయా జిల్లా కేంద్రాల్లో జిల్లాస్థాయిలో నిర్వహణ
- రూ.1.50 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం



4

## అమరవీరుల ఆశయ సాధనకు పునరంకితం

- షహీద్ దివస్ సందర్భంగా మంత్రి లోకేష్ నివాళి

3

## అన్ని మున్సిపాలిటీల్లో పాఠశాలలు, పార్కుల అభివృద్ధి

- పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ

4

చైతన్యరథం

# పార్లమెంట్‌లో అరకు కాఫీ ఘుమఘుమలు

- ఫలించిన సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
- రెండు స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి
- నేడు ఏర్పాటు కానున్న స్టాళ్లు
- అరకు కాఫీ ప్రమోషన్‌కు ప్రణాళికాబద్ధంగా సీఎం కృషి

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ కారణంగా అరకు కాఫీ ఘుమఘుమలు నలుచెరగులా విస్తరిస్తున్నాయి. దేశంలోని అత్యున్నత చట్ట సభ పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పార్లమెంటు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులను అక్కడ అరకు కాఫీ కమ్మటి రుచులు అలరించనున్నాయి. ఈ మేరకు పార్లమెంటులో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అంగీకారం తెలిపారు.

పార్లమెంట్ ప్రాంగణంలో 2 అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు అవకాశం కల్పించారు. సంగం 1, 2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఇప్పటికే ఢిల్లీ వెళ్లారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కూడా సోమవారం జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

ఉత్తరాంధ్ర అడవులు.. ప్రత్యేకించి విశాఖ మన్యం అడవుల్లో సాగవుతున్న అరకు కాఫీకి ఎక్కడ లేని ప్రాధాన్యం ఉంది. రుచిలో ప్రపంచంలోనే అత్యుత్తమ వెరైటీగా నిలిచింది. 2014లో విభజిత ఏపీకి మరోమారు సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు అరకు కాఫీ ప్రమోషన్‌కు నడుం బిగించారు. ఇందుకోసం ఓ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్న చంద్రబాబు.. ఎక్కడికి వెళ్లినా అరకు కాఫీ పొడితో కూడిన గిఫ్ట్ ప్యాకెట్లు తీసుకుని మరీ వెళుతున్నారు. రాష్ట్రం బయట తాను కలిసే ప్రముఖులకు వాటిని ఇవ్వడంతో పాటుగా రాష్ట్రానికి వస్తున్న ప్రముఖులకు కూడా వాటిని అందిస్తూ అరకు కాఫీని అన్ని ప్రాంతాల వారూ రుచి చూసేలా చేస్తున్నారు.

ఇటీవలే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుల కోసం దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం అక్కడికి కూడా అరకు కాఫీని వెంటబెట్టుకుని వెళ్లింది. అక్కడ అరకు కాఫీతో కూడిన ఓ కెటిల్ ను పెట్టి ఏపీ పెవిలియన్



పరిసరాలను అరకు కాఫీ ఘుమఘుమలతో అదిరిపోయేలా చేసింది. తాజాగా పార్లమెంటులో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుతో మరింత మందికి అరకు కాఫీ పరిచయం కానుంది. పార్లమెంటు సభ్యులతో పాటుగా ఆయా రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, ఆయా పార్టీల కీలక నేతలు, ఆయా రాష్ట్రాలకు చెందిన మీడియా ప్రతినిధులు నిత్యం పార్లమెంటుకు వస్తూనే ఉంటారు. వారిని మన అరకు కాఫీ ఆకట్టుకోవడం ఖాయమే. త్వర లోనే అరకు ఘుమఘుమలు దేశవ్యాప్తంగా విస్తరించడం కూడా ఖాయమే.

**ఆనందంగా ఉంది: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



కాగా పార్లమెంట్ భవన్‌లో సోమవారం అరకు కాఫీ స్టాల్ ప్రారంభమవుతుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమం కోసం తాను ఢిల్లీ వెళు తున్నట్టు చెప్పారు. అరకు కాఫీకి ఈ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 139 అంగన్‌వాడీల ఏర్పాటుకు కేంద్ర ప్రభు త్వం రూ.20.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. పీఎం జన్‌మన్ కింద జిల్లాకు 11 కేంద్రాలు మంజూరయ్యాయని వెల్లడించారు. వాటికి సంబంధించి 11 పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న మరో 53 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్టు చెప్పారు. కొండ శిఖర గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నామన్నారు. డోలీలు మోతలు తప్పిస్తు న్నామని తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా గిరి బజార్ ద్వారా గిరిజనులకు నిత్యావస ర సరుకులు అందిస్తున్నామన్నారు. కంటైనర్ ఆసుపత్రిని కూడా ప్రారంభించామని చెప్పారు.

**కాఫీ స్టాల్స్‌కు ఏర్పాట్లు పూర్తి: ఎంపీ అప్పలనాయుడు**



సోమవారం నుండి పార్లమెంట్‌లో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. తూర్పు కనుమల నుండి భారత దేశ పార్లమెంట్ వరకు అరకు వ్యాలీ కాఫీ ప్రస్థానం దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీ రాష్ట్ర గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతుందని, వారి స్వహస్తాలతో పండించిన కాఫీ ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి నిలయమైన భారత పార్లమెంట్‌లో ఎంపీలు అంద రినీ అమోఘమైన రుచితో మైమరపించబోతుందన్నారు. సోమవారం నుంచే పార్లమెంట్‌లో గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. ఈ స్టాల్స్‌ను లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఇతర కేంద్ర మంత్రులు.. ప్రారంభం చేయబోతున్నారని కలిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యా రాణి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,కమ్యునికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మ సాని, ఏపీ కూటమి ఎంపీలు పాల్గొంటారు.

## గాంధేయవాది కృష్ణభారతి మృతి తీరని లోటు

**- ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం**

అమరావతి (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి-అంజలక్ష్మి దంపతుల కుమార్తె అయిన కృష్ణభారతి జీవితాంతం గాంధేయవాదిగా ఉన్నారని, గాంధీజీ బోధించిన విలువలు పాటించారని చంద్రబాబు నివాళులర్పించారు. ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణభారతి తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డానన్నారు. అట్టడుగు వర్గాల్లో విద్యావ్యాప్తికి ఆమె ఎంతో కృషి చేశారని... విద్యాసంస్థలు, గోశాలలకు విరాళాలు సమకూర్చారని వివరించారు. అలాంటి మహనీయురాలు మన మధ్య లేకుండా పోవడం తీరని లోటు అని చంద్రబాబు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.



భీమవరంలో గతంలో జరిగిన ఒక కార్యక్రమంలో కృష్ణభారతికి పాదాభివందనం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ (ఫైల్‌ఫొటో)

పసల కృష్ణభారతి (92) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో కన్నుమూశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి- అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె కృష్ణభారతి, జీవితాంతం గాందేయవాదిగా ఉంటూ, గాంధీజీ ప్రవచించిన విలువలతోనే జీవించారు. పలు విద్యాసంస్థలకు నిధులు అందించారు. దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారు. గోశాలలకు విరాళాలు సమకూర్చారు. అవివాహితగా ఉన్న కృష్ణభారతికి నలుగురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు. 2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కృష్ణభారతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సత్కరించారు. ఆమెకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్టర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలో కృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్లో కఠిన కారాగారవాసం విధించారు. ఈ ఘటన సౌత్ బార్డోలీ తిరుగుబాటుగా పేరు పొందింది. జైలు శిక్ష విధించిన సమయంలో అంజలక్ష్మి ఆరు నెలల గర్భిణి. అయినా బ్రిటిష్ ప్రభుత్వం కనికరించలేదు. జైలులోనే ఆమెకు కృష్ణభారతి జన్మించారు. కారాగారంలో జన్మించిన శ్రీకృష్ణుడిని, స్వతంత్ర భారతి ఆకాంక్షను గుర్తు చేస్తూ ఆమెకు తల్లిదండ్రులు కృష్ణ భారతి అని పేరు పెట్టారు. ఆమె తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిచింది. పడమర విప్పర్రు గ్రామంలోని తమ మొత్తం ఆస్తిని స్వాతంత్ర్య పోరాటం కోసం కృష్ణమూర్తి దంపతులు త్యాగం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో గాంధీజీ పర్యటన సమయంలో కృష్ణమూర్తి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. వినోబాభావే భూదానోద్యమంలోనూ పాలుపంచుకుని స్వగ్రామంలో దళితులకు ఇళ్ల పట్టాలు ఇప్పించారు. జీవితాంతం కుష్టు రోగులకు, అభాగ్యులకు సేవ చేశారు. చివరి వరకు గాంధేయ విలువలతో జీవించారు.

### నార్నే రంగారావు జ్ఞాపకార్థం

## అన్న క్యాంటీన్‌కు రూ.కోటి విరాళం

- హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబుకు చెక్కు అందించిన కుటుంబ సభ్యులు
- ధన్యవాదాలు తెలిపిన సీఎం

హైదరాబాద్ (చైతన్యరథం): ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్, చైర్మన్ నార్నే రంగారావు జ్ఞాపకార్థం... ఆయన సతీమణి డాక్టర్ శాంతారావు నార్నే 'అన్న క్యాంటీన్'కు రూ. 1,00,01,016 విరాళంగా అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 'అన్న క్యాంటీన్' తిరిగి ప్రారంభించిన సమయంలో నారా భువనేశ్వరి రూ. 1 కోటి విరాళంగా ఇచ్చి తనకు స్ఫూర్తి నింపారని డాక్టర్ శాంతారావు అన్నారు. అనారోగ్యం కారణంగా చనిపోవడానికి ఒకరోజు ముందు రూ. 1 కోటి విరాళం అందించే విషయాన్ని నార్నే రంగారావు... డాక్టర్ శాంతారావుకి గుర్తుచేశారు. దీంతో ఆయన మరణానంతరం తన కుమార్తె, నార్నె




ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు.

కాగా దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. పేదలకు రూ.5కే అన్నం పెట్టాలనే ఆలోచనకు... ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. ఎంతో నిజాయితీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు కన్నుమూయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ...అన్న క్యాంటీన్‌కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమరవీరుల చరిత్ర స్ఫూర్తిదాయకం

- వారి త్యాగం చిరస్మరణీయం
- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్యరథం): భరతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ళ వయసులోనే వీరోచిత పోరాటాలు చేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా...ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ, వారి స్మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళు లర్పించారు. దేశం కోసం వారు ప్రాణత్యాగం చేశారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. వీరోచిత పోరాటాలతో నేటితరం యువత కు స్ఫూర్తిగా నిలిచారని సీఎం చంద్రబాబు కొనియాడారు.





# అందరి శ్రేయస్సు కోసం ప్రార్థించా

## స్వర్ణ దేవాలయం సందర్శన మహా భాగ్యం - విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

అమృత్‌సర్ (చైతన్యరథం): సిక్కులను అతి పవిత్రమైన పంజాబ్‌లోని అమృత్‌సర్ స్వర్ణ దేవాలయంని సందర్శించి, అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థించానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అమృత్‌సర్ చేరుకున్న మంత్రి లోకేష్ కుటుంబ సమేతంగా స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. అమృత్‌సర్‌లోని పవిత్ర హర్మందిర్ సాహిబ్‌ను సందర్శించే భాగ్యం దొరకడం చాలా సంతోషంగా ఉందని అనంతరం లోకేష్ పేర్కొన్నారు. స్వర్ణ దేవాలయం ఆవరణలో గడిపిన సమయం ఆధ్యాత్మిక ప్రశాంతతను చేకూర్చిందన్నారు. మంత్రి లోకేష్‌తో పాటు భార్య బ్రాహ్మణి, తనయుడు దేవాన్ష్‌లు స్వర్ణ దేవాలయంలో కొలను, లంగర్‌ను సందర్శించారు. కాగా, స్వర్ణ దేవాలయ సందర్శన సందర్భంగా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ సిక్కు మతాచారాల ప్రచారం తలకు పవిత్రమైన వస్త్రాన్ని కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు.





# అమరవీరుల ఆశయ సాధనకు పునరంకితం

## - షహీద్ దివస్ సందర్భంగా మంత్రి లోకేష్ నివాళి



అమృత్‌సర్ (చైతన్యరథం): దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలను స్మరించుకుంటూ షహీద్ దివస్ సందర్భంగా ఆ మహనీయులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం నివాళులు అర్పించారు.

భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారుచేసిన సాహసాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలిచాయని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం పునరంకితమవుదామని పిలుపు ఇచ్చారు.

# వడగళ్ల వానతో పంట నష్టం అంచనా వేయండి

## - అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడి ఆదేశం

అమరావతి (చైతన్యరథం): రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో ఉద్యానశాఖ అధికారులతో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

వడగళ్ల వానతో ఏర్పడిన పంట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు. పంటలు కాపాడుకునేందుకు రైతులకు తగు సూచనలు చేయాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.



# అన్ని మున్సిపాలిటీల్లో పాఠశాలలు, పార్కుల అభివృద్ధి

## స్వచ్ఛత, గ్రీనరీకి ప్రాధాన్యత - మీడియాతో పురపాలకశాఖ మంత్రి నారాయణ





నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రీనరీని డెవలప్ చేయడంతో పాటు అన్ని పార్కులు, సెంట్రల్ డివైడర్లను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. మున్సిపల్ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని మూలాపేట లోని బాలికల ఉన్నత పాఠశాల, వేద సంస్కృత పాఠశాల, ఏనుగు సుందర్ రామిరెడ్డి మున్సిపల్ హైస్కూల్, కలెక్టరేట్ సమీపంలోని మహబూబ్ ఖాన్ పార్క్, కోటమిట్టలోని మున్సిపల్ పాఠశాలలను మంత్రి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల్లో స్వచ్ఛత, పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్కులను, సెంట్రల్ డివైడర్లను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామన్నారు. నెల్లూరులో శని, ఆదివారాల్లో నెల్లూరులో 54 మున్సిపల్ పాఠశాలలు, 45 పార్కులను సందర్శించామన్నారు. కొన్ని పాఠశాలల్లో విశాలమైన క్రీడా మైదానాలు ఉన్నప్పటికీ విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలు లేవన్నారు. మూలాపేట లోని బాలికల ఉన్నత పాఠశాల, వేద సంస్కృత పాఠశాల, ఏనుగు సుందర్ రామిరెడ్డి మున్సిపల్ పాఠశాలల్లో అవసరం మేరకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోని పాఠశాలల్లో క్రీడా మైదానాలను, పార్కులను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని భూగర్భ డ్రైనేజీ అందుబాటులో ఉన్న పట్టణాల్లో కేవలం ఒక రూపాయికే కనెక్షన్‌ను అందించనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుండి మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో ఎన్‌టిఆర్ నగర్‌లోని మూడు జెండాల పార్క్, ఈఎస్ఎల్ఆర్ పార్క్, రాయపుపాలెం ప్రాథమిక పాఠశాల, వేపదొరువు పార్క్, మల్లెల సంజీవయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బరామిరెడ్డి పార్క్, బాజీతోట, ఏసీ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలు, ఆదిత్య నగర్‌లోని ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్క్, జగదీష్ నగర్ పార్క్, నుడా పార్క్, తదితర పార్కుల్లో ఏర్పాటు చేస్తున్న జిమ్ ఎక్విప్మెంట్, వాకింగ్ ట్రాక్స్, తదితర పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఆటస్థలాలు అనువుగా ఉన్న పాఠశాలల్లో బాస్కెట్బాల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్, అనువైన చోట వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరకు వారి అవసరాలు వారి ద్వారానే నేరుగా తెలుసుకొని అందుకు అనుగుణంగా పార్కులను, పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఏర్పాటుకు గతంలో ఐదు వేల రూపాయలు ఫీజు వసూలు చేసేవారని, ప్రస్తుత ప్రభుత్వంలో కేవలం ఒక రూపాయికే కనెక్షన్‌ను అందిస్తున్నామన్నారు. అయితే వినియోగదారులు ఎవరి ఇంటిలోని పైప్‌లైన్ ఖర్చు వారే భరించాల్సి ఉంటుందన్నారు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలంటే భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. అదేవిధంగా గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తమది చేతల ప్రభుత్వమని, ప్రతి పనిని ఆచరణలో చేసిచూపిస్తామన్నారు. రాబోయే జూన్ మాసం బడులు ప్రారంభించే నాటికి అన్ని పాఠశాలల్లో ఆట వస్తువులు, పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి నగర ఇంచార్జ్ మామిడాల మధు, ఇతర అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో..

# ఆధునీకరణ పనులు వేగవంతం

- నిర్దిష్ట సమయంలోపు పనులు పూర్తిచేయాలి
- సమ్మర్ క్యాంపుల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు
- అధికారులకు శాప్ చైర్మన్ రవినాయుడు ఆదేశం
- క్రీడా సముదాయాన్ని పరిశీలించిన శాప్ చైర్మన్




తిరుపతి (చైతన్యరథం): తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో జరుగుతున్న ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని, నిర్దిష్ట సమయంలోపు పూర్తిచేసి క్రీడాకారులకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా క్రీడా సంస్థ (డీఎస్ఏ) అధికారులను, ఇంజినీరింగ్ అధికారులను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదేశించారు. శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. తొలుత శాప్ నిధులు రూ.24లక్షలతో స్విమ్మింగ్ పూల్ వద్ద చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. వేసవి శెలవుల దృష్ట్యా సమ్మర్ క్యాంపులు ప్రారంభించేనాటికి స్విమ్మింగ్ పూల్‌ను సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీలోపు స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే స్మార్ట్ సిటీ నిధులతో క్రీడాసముదాయంలో చేపడుతున్న పనుల్లో భాగంగా నిలిచిపోయిన కొన్ని పనులను గుర్తించి ఆరా తీశారు. ఫ్లడ్ లైట్లు, సింథటిక్ ఫ్లోరింగ్, మూవ్‌బుల్ బాస్కెట్‌బాల్ పోల్స్ పనులను వేగవంతం చేయాలని, లేని పక్షంలో శాప్ ఆధ్వర్యంలో చేపడుతున్న కాంట్రాక్టర్‌కు పనులను అప్పగించాలన్నారు. మల్టీపర్పస్ హాలు నిర్మాణం పూర్తయినప్పటికీ ఏసీల ఏర్పాటు, లైటింగ్, పెయింటింగ్, తలుపులు, కిటికీల పనులు మిగిలున్నాయని, వాటిని కూడా వారంలోపే పూర్తిచేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేవరాజ్, క్రీడాకారులు.. శాప్ చైర్మన్‌ను కలిశారు. మల్టీపర్పస్ హాలును రైఫిల్ షూటింగ్‌కు వాడుకునేలా మార్చుతామని, అందుకు అనుగుణంగా రైఫిల్ షూటింగ్ రేంజ్‌ను పనులు జరుగుతున్న సమయంలోనే దగ్గరుండి చేయించుకోవాలని శాప్ చైర్మన్ సూచించారు. అలాగే రైఫిల్ షూటింగ్ అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా పీపీపీ విధానం ద్వారా సమకూర్చేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం క్రీడాసముదాయం వ్యాప్తంగా పోల్స్, లైటింగ్, ఎలక్ట్రానిక్ పరికరాల మార్పు, ఇండోర్ హాలులో అడ్జస్టర్ ఫ్యాన్లు అత్యాధునికమైనవి వినియోగించాలన్నారు. వేసవి శెలవుల దృష్ట్యా కాంప్లెక్స్‌కు క్రీడాకారులు పెద్దఎత్తున వస్తారని, క్రికెట్ ప్రాక్టీస్ చేసేందుకు అదనంగా నాల్గవ నెట్ ఏర్పాటు చేయాలన్నారు. ఆదివారం రోజునా స్పోర్ట్స్ కాంప్లెక్సును తెరిచే ఉంచాలన్నారు. ఖేల్ రత్న అవార్డు గ్రహీత ధ్యాన్‌చంద్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మొత్తం ఈ పనులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలతో ఏప్రిల్ 10వ తేదీలోపు పూర్తి చేయాలని, అన్ని కోర్టులను ఒకే రోజు ప్రారంభించేలా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సయ్యద్ సాహెబ్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఏఈ రాఘవ, శాప్ ఏఈ మహేష్, కాంట్రాక్టర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



## 27న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు

- విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో నిర్వహణ
- హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆయా జిల్లా కేంద్రాల్లో జిల్లాస్థాయిలో నిర్వహణ
- రూ.1.50 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ విందులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్‌ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ.75 లక్షలను ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.1.5 కోట్ల మొత్తంలో మిగతా రూ. 75 లక్షలను జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. జిల్లాల్లో ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింపు జరిగింది. శ్రీకాకుళంకు రూ.1.50 లక్షలు, విజయనగరానికి రూ. 1.50 లక్షలు, మన్యంకు రూ. లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరికి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకు రూ.3 లక్షలు, కృష్ణాకు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్లకు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు, ప్రకాశానికి రూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూలుకు రూ.4 లక్షలు, నంద్యాలకు రూ.5 లక్షలు, అనంతపురానికి రూ.3.50 లక్షలు, శ్రీసత్యసాయి జిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకు రూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరుకు రూ.3 లక్షలు, తిరుపతి జిల్లాకు రూ.3 లక్షల మేరకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పింది.

చైతన్యరథం

# ఐదేళ్లలో లేని అభివృద్ధి ఎనిమిది నెలల్లోనే..

**సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం - అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి సవిత**





పెనుకొండ /సోమందేపల్లి (చైతన్యరథం): గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వంలో ఎనిమిది నెలల్లో చేసి చూపించామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత అన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళుతున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లిలో 1కోటి 50 లక్షల రూపాయలతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను మంత్రి సవితమ్మ ఆదివారం ప్రారంభించారు. స్నేహలత నగర్, ద్వారకా నగర్, సప్తగిరి, సాయి నగర్ కాలనీల్లో, గీతా నగర్‌లో, నల్గొండరాయునిపల్లిలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సవిత అనంతరం మీడియాతో మాట్లాడుతు అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఓ వైపు అమరావతి పునః నిర్మాణం చేపడుతూనే, మరో వైపు పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేశామన్నారు. గత పాలకుల విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పట్టిదంటే అది మా నాయకుడు చంద్రబాబు ఘనతే అన్నారు. పని చేసాము కాబట్టే ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలుకుతున్నారన్నారు. త్వరలో మరో రూ.50 లక్షలతో సోమందేపల్లిలో మరిన్ని అభివృద్ధి పనులు మొదలు పెడతామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనంతోపాటు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఉచిత ఇసుకను అమలు చేశామని, అన్న క్యాంటీన్ లు ప్రారభించామని తెలిపారు.

***చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం***

ఎన్నికల సమయంలో, యువగళం పాద యాత్రలో నేతన్నలకు నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సోమందేపల్లిలోని స్నేహలతానగర్‌లో మంత్రి సవిత సమక్షంలో సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు ఇచ్చిన మాట నేరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు, మంత్రి సవితకు చేనేతలు, మరమగ్గాల యజమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో ఒక క్లస్టర్ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌కు పూర్వ వైభవం

**- బ్లూ ఫాగ్ గుర్తింపు పునరుద్ధరణ సంతోషకరం**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న మంత్రి దుర్గేష్**



అమరావతి (చైతన్యరథం): విశాఖలోని రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ హోదా పునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ఆదివారం ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన పర్యాటక శాఖ అధికారులను, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, అటవీ శాఖల అధికారులను, విశాఖ కలెక్టర్ హరేంద్రీ ప్రసాద్ చొరవను, మంత్రి దుర్గేష్ అభినందించారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ పునరుద్ధరణకు ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భారతదేశంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన మొదటి ఎనిమిది బీచ్‌ల్లో రుషికొండ ఒకటని తెలిపిన మంత్రి దుర్గేష్.. రుషికొండ బీచ్‌లో భద్రతా ప్రణాళిక, పర్యావరణం, ట్రాఫిక్, నీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్‌లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మరి కొన్ని బీచ్‌లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వస్తే ఆయా బీచ్‌లకు ప్రత్యేక నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

రుషికొండ బీచ్‌కు బ్లూ ఫాగ్ గుర్తింపు తాత్కాలికంగా రద్దు చేస్తూ జారీ చేసిన ఆదేశాలు ఎత్తివేస్తున్నట్లు బ్లూఫాగ్ ఇండియా అధికారులు ప్రకటించి విశాఖపట్నం కలెక్టర్‌కు శనివారం సంబంధిత ధ్రువీకరణ పత్రం అందజేశారు. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ..తిరిగి రిషికొండ బీచ్‌కు బ్లూ ఫాగ్ హోదా పునరుద్ధరించింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన రుషికొండ బీచ్‌లో మళ్లీ నీలి రంగు జెండా రెపరెపలాడుతోంది. యుద్ధప్రాతిపదిక పర్యాటక శాఖాధికారులకు దిశానిర్దేశం చేస్తూ అనతి కాలంలోనే బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర ప్రజలు, పర్యాటకులు, ప్రత్యేకించి విశాఖ వాసులు అభినందిస్తున్నారు.

# నేడు సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ సమావేశం

**- స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజేబులిటీ సమావేశం కూడా..**

**- పలు అంశాలపై సమీక్షించనున్న మంత్రి డోలా**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధుల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన సోమవారం ఉదయం 11 గంటలకు వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, మ.12.గం.లకు స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజేబులిటీ సమావేశం జరుగనుంది. సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ అంశాలపై సమీక్షిస్తారు. స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశంలో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య ధృవపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్విషా కేంద్ర (పీఎమ్‌డీకే) స్థాపన, ఉపకరణాల సరఫరా, వివిధ అభివృద్ధి పథకాలు/కార్యక్రమాల్లో 5 శాతం రిజర్వేషన్ల అమలు, వసతి గృహాలు, కళాశాలల్లో విద్య నభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు డీబీటీ మోడ్‌లో పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సమీక్షిస్తారు.

# సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

- **కొనియాడిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
- **వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 150 ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు పంపిణీ**
- **ఆత్మకూరులో పండగ వాతావరణంలో కార్యక్రమం**
- **పాల్గొన్న మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**



ఆత్మకూరు (చైతన్యరథం): నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విశాలమైన మనసు గల గొప్ప సేవాతత్పరుడు అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు. ఆదివారం ఉదయం నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 60 లక్షలు విలువచేసే 150 ఎలక్ట్రిక్ మోటార్ ట్రై సైకిళ్లు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పంపిణీ చేశారు. వికలాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ట్రై సైకిళ్లు చేశారు. రూ. 40వేలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు చరిత్రలో సువర్ణ అధ్యాయానికి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారని చెప్పారు. పండగ వాతావరణంలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం ఆత్మకూరు పట్టణంలో అరుదైన విశేషంగా పేర్కొన్నారు. ఎంతోమంది పెద్ద పెద్ద వ్యాపారస్తులు ఉన్నప్పటికీ విశాలమైన ఆలోచన దృక్పథం, సేవా స్ఫూర్తి గల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా ఉండడం జిల్లా ప్రజల అదృష్టంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఔదార్యం ముందు దివ్యాంగులు తమ బాధలు కూడా మర్చిపోయారని, ఆనందంగా ట్రై సైకిల్ అందుకొని సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆత్మకూరులో 150 మంది వికలాంగులకు ట్రై సైకిల్ అందించారని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ట్రై సైకిల్ అందని వారి ఉంటే వారికి కూడా అందించాలని సిబ్బందికి ఎంపీ సూచించినట్లు మంత్రి ఆనం పేర్కొన్నారు. గొప్ప మనసుతో మంచి కార్యక్రమాలకు నాంది పలుకుతున్న ఎంపీ వేమిరెడ్డికి ఆత్మకూరు ప్రజానీకం తరపున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు: ఎంపీ వేమిరెడ్డి**

నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు చాలామంది వికలాంగులు తన వద్దకు వచ్చి గ్రామాలకు వాటర్ ప్లాంట్లు ఇస్తున్నారు కదా, అదేవిధంగా తమకు కూడా ట్రై సైకిళ్లు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చెప్పినట్లు ఎంపీ చెప్పారు. ఇప్పటికే కోవూరులో 250, ఉదయగిరిలో 150, కందుకూరులో 150, ఆత్మకూరులో 150 ట్రై సైకిళు అందించామని, త్వరలోనే మిగిలిన మూడు నియోజకవర్గాల్లో కూడా అందిస్తామని ఎంపీ చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ట్రై సైకిళ్లు అందుకున్న ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి పలకరించినపుడు కలిగిన ఆనందం మధురానుభూతిగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని సంకల్పించుకున్నట్లు చెప్పారు. దివ్యాంగులందరూ ఈ ట్రై సైకిల్స్ ను సద్వినియోగం చేసుకొని ఆత్మస్థైర్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే కూటమి ధ్యేయం

### రూ. 1.03 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుపై ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట, (చైతన్యరథం): నియోజకవర్గంలో వైద్యం చేయించుకున్న పలువురు బాధితుల బిల్లుల గురించి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకొని రాగా, ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వద్దకు తీసుకుని వెళ్లి వెంటనే 175 మంది లబ్ధిదారులకు ఒక కోటి మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఆదివారం జగ్గయ్యపేట మండలంలో



47 మంది లబ్ధిదారులకు 19 లక్షల, 87 వేల రూపాయలు, 600 రూపాయలు చెక్కులు మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారుని ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండ అని, నిరుపేద ప్రజలు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి పెట్టుకుంటే నెల రోజుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ డబ్బులను తిరిగి చెక్కుల రూపంలో ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. పేదలను అన్ని రకాలుగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు వివిధ హోదాలలో ఉన్న ఆయా గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

జగ్గయ్యపేట (చైతన్యరథం): తక్కెళ్ళపాడు వైసీపీ కార్యకర్తలు రేమిడాల వీరనాగేశ్వరరావు, పిన్నెల్లి కొండలు, వినుకొల్లు కనకారావు, తిక్కలి వెంకట స్వామిలకు చెందిన కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యం లో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఆదిమల్ల కృపారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదిమల్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు ధారావతు వజ్రం, ఆదిమల్ల శేషగిరిరావు, కాంపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 41వ రోజు గడపగడపకు కోటం రెడ్డి గిరిధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 41వ రోజు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం ఒకటో డివిజన్, కోడూరుపాడు కల్తీ కాలనీ నుంచి ప్రారంభమైంది. కోడూరు కమలాకర్‌రెడ్డి, గంగి జయరామిరెడ్డి, ఒకటో డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు మాపై మరింత బాధ్యత పెంచారు..కార్యకర్తల కష్టంతోనే నెల్లూరు రూరల్‌లో 35 వేల భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గెలిపించారు..కోడూరుపాడులో తమపై చూపించిన ప్రేమ, అభిమానాలను నేను జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయని కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.

## రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు



ఎచ్చెర్ల (చైతన్యరథం): రంజాన్ మాసం సందర్భంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రతి సంవత్సరం యధావిధిగా ముస్లిం సోదరులతో ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం జామియా మసీదులో రంజాన్ వేడుకలు నిర్వహించి ఇఫ్తార్ విందు ఇవ్వ టం ఆనవాయితీగా జరుగుతుంది. కానీ ఈ ఏడాది ఆయన పార్లమెంట్ బడ్జెట్ సమావే శాల్లో ఉన్నందున ఫోన్‌లో జామియా మసీదు పెద్దలతో మాట్లాడి రంజాన్ శుభాకాంక్ష లు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొనాలని కోరారు. రణస్థలం మండల పార్టీ అధ్య క్షుడు లంక శ్యామ్, మండల మాజీ ఎంపీపీ ఆనందరావు, టీడీపీ సీనియర్ నాయకులు కలిశెట్టి సూర్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వ రరావు జామియా మసీదులో రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మత పెద్దలు సలీం భాయ్, ఖానా సాహెబ్, ఫకృద్దీన్, మస్తాన్‌తో కలిసి నమాజ్ నిర్వహించారు.

# టీడీపీలోకి వడ్డెర నాయకుడు

గుంటూరు(చైతన్యరథం): వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ వెంకట్ ఆదివారం టీడీపీలో చేరారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌తో కలిసి ఆయనను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పార్టీలోకి ఆహ్వానించారు.



# ఉయ్యూరులో ముందస్తు ఉగాది వేడుకలు

### సరస భారతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం
### పలువురికి ఉగాది పురస్కారాల ప్రదానం
### పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు(చైతన్యరథం): ఉయ్యూరు నాగళ్ళ రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం సరస భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విశ్వావసు ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పంచా యతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శంగా తెలుగు వారికి గర్వకారణంగా నిలిచిన మన సాహితీ – కళా సంపదను నేటి తరం వారు సంర క్షించి భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. సరస భారతి వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బిట దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కవి



సమ్మేళనంతో పాటు విశిష్ట వ్యక్తులకు ప్రత్యేక ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో ప్రముఖులు ప్రయాగ రామకృష్ణ, పురాణపండ వైజయంతి, తాడేపల్లి పతాంజలి, రాంబట్ల నరసిం హాశర్మ, దామెర వెంకట సూర్యారావు, సిహెచ్.సుశీలమ్మ, అనురాధ, శ్రీహరి తాండోజు, పుసుపులేటి వేణు, బులుసు అపర్ణ, కొండేపూడి శంకర్రావు, నెల్లి రాంబాబు పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. వారితో పాటు సాహిత్య, కళా రంగాలలో విశేష సేవలం దించిన పలువురికి గబ్బిట దుర్గాప్రసాద్, ప్రభావతి దంపతులు ఉగాది పురస్కారాలు ప్రదానం చేసి సత్క రించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు రచయితలు, కవులు హాజరై కవి సమ్మేళనంలో తమ కవితా మాధుర్యాన్ని పంచారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ అతిథులుగా కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ఏపీ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, గుడివాడ ఉప విద్యాధికారి ఎన్.పద్మా రాణి, ఎల్ఐసీ ఉయ్యూరు శాఖ అధికారి ఎం.కమలాకాంత్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు అధ్యక్షుడు నేరేళ్ళ తేజ, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడే సాంబశివరావు, సరస భారతి గౌరవాధ్యక్షుడు జె.శ్యామలదేవి, సరస భారతి కార్యదర్శి మాది రాజు శివలక్ష్మి, సరస భారతి కోశాధికారి గబ్బిట వెంకటరమణ, వి.బి.జి.రావు, గబ్బిట రామనాథబాబు, కె.చంద్రశేఖర్, మాదిరాజు శ్రీనివాస్‌శర్మ, సీతం రాజు మల్లిక, చౌడాడ అప్పలనాయుడు సాహిత్య సాంస్కృతిక రంగాలకు చెందిన ముఖ్యులు పాల్గొన్నారు.

### పేదలకు వైద్యం అందించడంలో
# వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

#### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట, (చైతన్యరథం): పట్టణంలోజేఆర్సీ కళాశాల ఆవరణలో ఆదివారం శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, విజయవాడ పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ సహకారంతో, జేఆర్సి విద్యాసంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి వాసవి క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని ప్రజలు ఇటువంటి వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, వాసవి క్లబ్ సభ్యులు మరియు వైద్యులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు కృషితో పర్యాటకాభివృద్ధి

**ఏపీని అగ్రగామిగా నిలపడమే లక్ష్యం - రామతీర్థం బీచ్‌లో తరంగ్ రిసార్ట్స్ ప్రారంభం - ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ**



నెల్లూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో ఏపి పర్యాటక రంగంలో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా విడవలూరు మండలం రామతీర్థం బీచ్‌లో నూతనంగా నిర్మించిన తరంగ్ రిసార్ట్స్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసినప్పుడు ఇంత అద్భుతంగా రూపుదిద్దుకుంటుందని ఊహించలేదని, తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్తయిన తొలి ప్రాజెక్ట్ కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రిసార్ట్స్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు వేగం గా మంజూరు చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఒకసారి మాట ఇచ్చిన తర్వాత అది పూర్తయ్యే వరకు వెనుకడుగు వేసేదిలేదని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక విధా నాలు రూపొందించినట్లు చెప్పారు. ఇటీవల ప్రకటించిన టూరిజం పాలసీ, ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీలు ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఏపీలో 970 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని పర్యాటక హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తాజాగా ఖతార్ దేశాన్ని సందర్శించిన తన అనుభవాన్ని ప్రస్తావిస్తూ అక్కడి రిసార్టులతో సమానంగా రామతీర్థం రిసార్ట్ రూపుదిద్దుకోవడం ఎంతో సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు.

**ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు**

ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా స్థానిక గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, యువతకు ఉద్యోగావకాశాలు కలుగుతాయని తెలిపారు. నెల్లూరు జిల్లాను పర్యాటక కేంద్రంగా (టూరిజం హబ్‌గా) మారుస్తామని చెప్పారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బీచ్ రిసార్ట్స్ విషయంలో ఎలాంటి అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లీజుకు ఇచ్చిన ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పిన ఆయన అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే వెంటనే



అనుమతులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులను ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని, పర్యాట కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా భవిష్యత్తు అంతా టూరిజమే..ప్రపంచ దేశాలు పర్యాటక రంగాన్ని కీలకంగా చూస్తున్నాయి.. ఆ మార్గంలో ముందుకెళుతూ ఏపీని పర్యాటక రంగంలో అగ్ర గామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ప్రాణభిక్ష

**- తొమ్మిది నెలల్లోనే రూ.1.69 కోట్లు**

**- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**

నెల్లూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధితో కష్టాలలో వైద్యం చేయించు కోలేదని స్థితిలో ఉన్న పేదలను ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు మంజూరు చేసి ఆదు కుంటూ ప్రాణభిక్ష పెడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని తన నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మం డలాలకు చెందిన 18 మందికి ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలలో కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఏడు విడతలలో 103 మందికి రూ.1,49,74,000 విలువైన చెక్కులు అందచేసినట్లు చెప్పారు. ఇప్పుడు 8వ విడతగా 18 మందికి రూ.19.95 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటివరకు 8 విడతలలో రూ.1,69,70,000 చెక్కులు అందచేసినట్లు చెప్పారు. పేదలను ఆదు కుంటున్న ముఖ్య మంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ మండల అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్రనాయుడు, అడపాల అనీష్‌రెడ్డి, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ తాళస్వామి, టీడీపీ నాయకులు కరకట్ట మల్లికార్జున, వంశీధర్‌రెడ్డి, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదల వైద్యానికి బాసటగా సీఎంఆర్‌ఎఫ్

**లబ్ధిదారులకు రూ.కోటి చెక్కుల పంపిణీ - ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్**




వింజమూరు(చైతన్యరథం): పేదల వైద్యానికి బాసటగా సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం పొందిన సుమారు 78 మంది బాధితు లకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేసిన సుమారు కోటి విలువైన చెక్కులను ఆయన అందజేశారు. వింజమూరు టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం 8 మం డలాల టీడీపీ మండల కన్వీనర్‌లు, ముఖ్య నాయకులు, కూటమి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మునుపెన్నడూ లేని విధంగా పార్టీల కు అతీతంగా అండగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. మనసున్న మారాజు మా ఎమ్మెల్యే అని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి వైద్యసేవలు అందించామని చెబుతూ జబ్బులతో కుటుంబాలు చిన్నాభిన్నం కాకూడదనే కుటుంబాలకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచలబాబు యాదవ్, జనసేన నియోజ కవర్గ ఇన్‌చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి రంగారావు, మండల కన్వీనర్లు గొంగటి రఘునాథరెడ్డి, పేలపూడి వెంకటరత్నం, సిహెచ్.బయ్యన్న, చంద్రా మధుసూదన్‌రావు, కప్ప ప్రభాకర్‌రాజు, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధుమోహన్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురం అభివృద్ధికి ప్రతిపాదనలు

**16వ వార్డులో స్మశానం ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





మార్కాపురం(చైతన్యరథం): ఇటీవలే ముఖ్యమంత్రికి మార్కా పురం పట్టణానికి అండర్ డ్రైనేజ్, చెరువు కట్టను ట్యాంక్ బండ్‌గా మార్చడానికి ప్రతి పాదనలు పంపినట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 16వ వార్డులో ఆదివారం ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్మశాన వాటికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, మాట ఇచ్చిన 30 రోజుల్లో ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి స్మశానానికి స్థలం కేటా యించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల సమస్యలపై స్పందించిన ఆయన దళిత పక్షపాతి అనడానికి ఈ ఘటనే నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఇటీవలే ముఖ్యమంత్రికి మార్కాపురం పట్టణానికి అండర్ డ్రైనేజ్, చెరువు కట్టను ట్యాంక్ బండ్‌గా మార్చడానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. త్వరలోనే మార్కాపురం జిల్లా సాధిస్తామని, తద్వారా పట్టణం పూర్తి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## కనిగిరిలో కంటి వైద్యశిబిరం

**- ఎమ్మెల్యే ఉగ్ర సహకారంతో ఆపరేషన్లు**



కనిగిరి (చైతన్యరథం): జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి 328 మంది హాజరుకాగా ఆపరేషన్‌కు 180 మంది ఎంపికయ్యారు. వీరిని పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి ఆదివారం 43 మందిని తరలించారు. 25న 73 మంది, 27న 64 మందిని విడతల వారీగా ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో ఆపరేషన్లకు తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లుగా నాయకు లు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

## - కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సవిత





పెనుకొండ(చైతన్యరథం): పట్టణంలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. మంత్రి సవితమ్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.

మందలపల్లి పంచాయతీకి చెందిన రామచంద్రారెడ్డి వెంకటరెడ్డి, సోమ శేఖర్‌రెడ్డి, బండి వెంకటరెడ్డి, వడ్డీ లక్ష్మీనారాయణ, వడ్డీ వెంకటేష్, విక్రంరెడ్డి, విజయ్‌కుమార్, వడిగేపల్లి పంచాయతీ నుంచి అనిల్‌కుమార్ నాయక్, అక్షయ్‌కు మార్ నాయక్, రెడ్డప్ప నాయక్, రవి నాయక్, వి.ఆంజనేయులు, గోరంట్ల మేజర్ పంచాయతీ నుంచి నజ్మీ భాను, షాను, ఫలహాన దిల్షాద్, రత్నమ్మ, లక్ష్మీనారాయ ణమ్మ, భక్తర్ బీ, షాహీద్, చాందిని, మహబూబ్‌బీ, కైరూన్, రజియా, బీబీ, భాను తిప్పమ్మ, వహీదా షమీం తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్ర మంలో గోరంట్ల మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సొంత ఖర్చులతో ఆటో పంపిణీ

కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అండగా ఉంటానని బీసీ సంక్షేమ మం త్రి సవిత పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందిన ఎన్‌బీకే ఫ్యాన్స్ సంఘం ప్రతినిధి, టీడీపీ కార్యకర్త వడ్డే రాముకు స్వయం ఉపాధి కోసం మంత్రి సవిత సొంత నిధులతో సమకూర్చిన ఆటోను ఆదివారం అందజేశారు. ఈ సందర్భం గా సవిత ఆటోను



స్వయంగా నడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనుకొండ నియోజకవర్గంలో లబ్ధిదారులకు మంజూరైన రూ.5,97,887 విలు వైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మడకశిరలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, జి.తిప్పేస్వామి



మడకశిర(చైతన్యరథం): అర్హులైన ప్రతి పేదకు పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేశామని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు తెలిపారు. మడకశిర ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తితో కలిసి 38 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదకు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.



# అకాలవర్షానికి దెబ్బతిన్న అరటితోటలు

## పరిశీలించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

పులివెందుల, (చైతన్యరథం): లింగాల మండలం తాతిరెడ్డి పల్లె,రామాట్లాపల్లె,కొమ్మనుతల తదితర గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన ఆకాల వడగాలుల వర్షానికి దెబ్బ తిన్న అరటి తోటలను లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి, లింగాల మండల టీడీపీ సీనియర్ నేత దేవిరెడ్డి సంజీవ రెడ్డి, టీడీపి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించిన పులివెందుల టీడీపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి).రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తం బీటెక్ రవి అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తంమని హామీ ఇచ్చిన బీటెక్ రవి ఈ కార్యక్రమంలో లింగాల మండల రైతులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అకాలవర్షం.. అపారనష్టం!

## యల్లనూరు మండలంలోని నీరజంపల్లి, తిమ్మంపల్లి, కూచివారిపల్లి, కొడవాండ్లపల్లి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎంపీ





అనంతపురం, చైతన్యరథం): అకాల వర్షానికి నష్టపోయిన ఉద్యాన రైతులను ఆదుకుంటామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం యల్లనూరు మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అరటి, ఇతర ఉద్యాన పంటలు నష్టపోగా ఉద్యాన శాఖ అధికారులతో కలిసి ఎంపి నష్టపోయిన పంటలను పరిశీలించారు. యల్లనూరు మండలంలోని నీరజంపల్లి గ్రామంలో రైతులు రాజమ్మ, సత్యనారాయణ, పెద్దనారాయణ పొలంలో, తిమ్మంపల్లి గ్రామంలో రైతులు పెద్దారెడ్డి, జయచంద్రారెడ్డి పొలాల్లో, కొడవాండ్లపల్లిలో రైతు గోపాల్, పోచివారిపల్లి గ్రామంలో పలువురు రైతుల పొలాల్లో నష్టపోయిన అరటి పంటలను ఎంపీ పరిశీలించడం జరిగింది. వడగళ్ల వాన పడడంతో కాయలు పగిలిపోయాయని, అరటి మొక్కలు కింద పడిపోయాయని రైతులు తెలియజేశారు.- ఈ సందర్భంగా రైతులతో ఎంపీ మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో పంటలను సాగుచేశారు, పెట్టుబడి వివరాలు, ఎన్ని ఎకరాల్లో పంటలు నష్టపోయారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతుల అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఎస్ఐ రామాంజున్ రెడ్డి, ఇతర క్షేత్ర స్థాయి అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

*- భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం - విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్*



న్యూఢిల్లీ: అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలపై ఓవైపు చర్చ జరుగుతుండటం, ప్రతీకార వాణిజ్య సుంకాలకు అగ్రరాజ్యం అమెరికా గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్య ఒప్పందాలు వాస్తవమని, అయితే భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానాన్ని తాము అనుసరించనున్నామని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొ న్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు చాలా కీలకమని, అయితే ఇందువల్ల ఒనగూరే ప్రయోజనాలను చాలా జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలని ఒక మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ అన్నారు. ప్రధానంగా సున్నితమైన టెక్నాలజీ విషయంలో ఇలాంటి ఒప్పందాల వల్ల ఇరువైపులా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు కీలక వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతోందని జైశంకర్ తెలిపారు. వీటిలో ఒకటి యూఎస్‌తో జరుపు తోందని చెప్పారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు కీలకం. ఇప్పుడు వీటి ప్రాధాన్యత కూడా పెరిగింది. దీనిని భారత్ గుర్తించింది. ప్రస్తుతం, మనం మూడు వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకే, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంతో చర్చలు జరుపుతున్నాం. న్యూజిలాండ్‌తో కూడా ఈ వారమే చర్చలు ప్రారంభించాం. మరి కొందరితో కూడా చర్చలు జరపనున్నాం" అని జైశంకర్ తెలిపారు. భారతదేశం "ఇండియా ఫస్ట్" విధానాన్ని అనుసరించనుందని జైశంకర్ భరోసా ఇచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ఇండియా ఫస్ట్ పాలసీని అనుసరించనున్నట్టు చెప్పారు. గతంలో ఎక్కువగా ఆసియా దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ)లు చేసుకునే వాళ్లమని, వాణిజ్యం పోటాపోటీగా ఉండేదని అన్నారు. అమెరికా ఫస్ట్ పాలసీలో భాగంగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రతీకార సుంకాలకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. భారత్‌తో మంచి సంబంధాలే ఉన్నాయ ని, అయితే భారత్ అధిక సుంకాలు విధిస్తోందని, ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరించారు.

## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం: జస్టిస్ యశ్వంత్ వర్మ




న్యూఢిల్లీ: అగ్నిప్రమాదం సందర్భంగా తన ఇంట్లో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదని, తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్థరహితమని తెలిపారు. "స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు. మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు" అని యశ్వంత్ వర్మ తెలిపారు. కాలిన నోట్ల కట్టలు కనిపించాయంటూ చెబుతున్న విజువల్స్ తనపై బురదజల్లి, తన ప్రతిష్టను భంగపరచేందుకు జరిగిన కుట్రగా కనిపిస్తోందన్నారు. వీడియోలోని కంటెంట్ చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ప్రమాద స్థలిలో కనిపించినట్టు చెబుతున్న కాలిన నోట్ల కట్టలను తాను ఎప్పుడూ చుడలేదని అన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఏ అప్లికేషన్లు, కార్డుల ద్వారానే జరిగాయన్నారు. కాలిన నోట్లుగా చెబుతున్న కరెన్సీని తాము ఎప్పుడూ చూడనే లేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదం జరిగిందని చెబుతున్న స్టోర్‌రూమ్‌లో పాడైపోయిన ఫర్నిచర్లు, బాటిల్లు, వాడిన కార్పెట్లు వంటివి మాత్రమే ఉంచేవాళ్లమని, మెయిన్ రెసిడెన్స్‌కు ఎలాంటి అనుసంధానం లేదని, కచ్చితంగా అది తన ఇంట్లో రూమ్ కాదని ఆయన తెలిపారు. మంటలను ఆర్పే సమయంలో తన కుటుంబసభ్యులు, సిబ్బందిని భద్రతా కారణాలతో దూరంగా ఉండమని చెప్పారని, మంటలు చల్లార్చిన తర్వాత కూడా తమ సిబ్బంది, కుటుంబ సభ్యులకు అక్కడ ఎలాంటి కరెన్సీ కనిపించలేదని వర్మ తెలిపారు. స్టాఫ్ కార్వర్ట్స్ సమీపంలో కానీ, ఔట్ హౌస్ సమీపంలో కానీ బహిరంగంగా నగదు నిల్వ చేయాలనే ఆలోచన నమ్మశక్యం కాదని అన్నారు. కాలిన కరెన్సీ బస్తాలను తమకు చూపించడం కానీ, ఇవ్వడం కానీ జరగలేదన్నారు. కరెన్సీకి సంబంధించిన ఆధారాలు కూడా లేవన్నారు. ఒక న్యాయమూర్తి జీవితంలో వ్యక్తిత్వం, ప్రతిష్ట చాలా ముఖ్యమని, తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ జరిపాలని సీజేఐ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తు లతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కేసుల విచారణ పరంగా జస్టిస్ యశ్వంత్ వర్మకు ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని హైకోర్టు ప్రధాన న్యాయమూ ర్తిని సీజేఐ ఆదేశించారు.

*భారీ రథాలు కూలిపోయాయ్..*

## మద్దూరమ్మ రథోత్సవ వేడుకల్లో అపశృతి

కర్ణాటక: హుస్నూరులో ఘోర ప్రమాదం సంభవించింది. మద్దూరమ్మ రథోత్సవ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తూ రెండు రథాలు మీద పడి ఇద్దరు భక్తులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. మద్దూరమ్మ ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి ఏటా మాదిరిగానే పెద్దఎత్తున రథోత్సవం నిర్వహించేందుకు నిశ్చయించారు. ఐదు భారీ రథాలను సిద్ధం చేశారు. ఇవాళ (ఆదివారం) ఉదయం ఊరేగింపు కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అయితే బెంగళూరు జాతీయ రహదారి ఎలక్ట్రానిక్ సిటీ వద్దకు రాగానే పెద్దఎత్తున గాలి దుమారం చెలరేగింది. బలంగా గాలులు వీయడంతో రెండు రథాలు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో రథాల కింద పడి ఇద్దరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. రథాలు కూలిపోతుండగా వందల మంది భక్తులు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాతావరణ పరిస్థితులు అంచనా వేయకుండా పెద్దపెద్ద రథాలను ఏర్పాటు చేయడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు ఘటనపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. బాధితులను మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

## ఖతార్‌లో టెక్ మహీంద్ర ఉద్యోగి అరెస్ట్

*- అండగా ఉంటాం: స్పందించిన సంస్థ*

అమిత్ గుప్తాను ఖతార్ పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై తాజాగా మహీంద్రా గ్రూప్ స్పందించింది. తమ ఉద్యోగి అమిత్ గుప్తాతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. ఉద్యోగుల బాగోగులు చూసుకోవడం తమ బాధ్యత అని పేర్కొంది. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చింది. ఆయనను విడిపించడానికి ఇరుదేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నామని పేర్కొంది. ఈ విషయంపై ఇప్ప టికే ఖతార్ లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. అమిత్ గుప్తాను విడిపించడానికి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని.. తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. అయితే ఈ కేసుకు అసలు కారణం ఏంటనే విషయం ఇంకా తెలియరాలేదు. బాధితుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె కుమారుడు అమిత్ గుప్తా ఖతార్ మహీంద్రా కంపెనీలో నేటర్ విధులు నిర్వర్తిస్తున్నారు. డేటా చోర్యం ఆరోపణలతో ఖతార్ పోలీసులు అతడిని జనవరి 1న కస్టడీలోకి తీసుకున్నారు. 8గంటల పాటు నీరు, ఆహారం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. మూడు నెలలుగా దోహాలో బంధించి. ఉంచారు. తమ కుమారుడు నిర్దోషి అని.. ఎవరో కావాలనే తప్పుడు కేసులో తనను బతికించారని ఆమె ఆరోపించారు. సంస్థలో ఎవరో తప్పు చేసి ఉంటే బతార్– నైట్ రిజియన్ హెడ్ స్థానంలో ఉన్నందుదు తమ కుమారుడిని అరెస్ట్ చేశారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని ఎవరూ తమకు తెలియజేయడానికి కూడా ప్రయత్నించలేదని అన్నారు. గత కొద్ది రోజులుగా తమ కుమారుడు తమతో మాట్లాడడ పోవడంతో అనుమానం వచ్చి అతడి స్నేహితుడికి కాల్ చేయగా ఈ విషయం తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దోహా వెళ్లి ఎంబసీ అధికారులను కలిశానని అయినా బాభు లేకుండా పోయిందని అన్నారు. తమ కుమారుడిని విడిపించేందుకు సహాయం కోసం వడోదర ఎంపీ హేమాంగ్ బోషని కోరగా.. ఈ విషయాన్ని ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకువెళ్తానని ఆమె హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. భారత విదేశాంగ అధిదారులు మాట్లాడుతూ గుప్తా అరెస్ట్ పై ఖతార్ విదేశాంగ శాఖతో చర్చలు జరుపుతు న్నట్లు పేర్కొన్నారు. ఆయనను విడిపించడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.

## మావోయిస్టులను ఏరివేయాలంటే

# మందుపాతర దాటాల్సిందే!

**- రక్షణ దళాలకు సవాల్‌గా ఐఈడీల ముప్పు**

**- ఈ ఏడాది మార్చి నాటికి 100 ఘటనలు**

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు దూకుడు ప్రదర్శిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చికల్లా నక్సల్స్ రహిత దేశంగా మార్చుతామన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యా నికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో తమ ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. గత మూడు నెలల వ్యవధిలోనే దాదాపు 120 మంది మావోయిస్టులు మృతిచెందారు. అయితే, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ రక్షణ దళాలకు మందుపాతర(ఐఈడీ)లు సవాల్‌గా మారుతున్నాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్‌లో ఐఈడీ పేలుళ్లు, స్వాధీనం ఘటనలు పెరిగాయి. మరోవైపు సిగ్నల్స్ ద్వారా దూరం నుంచి పేల్చగల ఆర్‌సీఐ ఈడీ (రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీ)లూ లభ్యమవుతుండటం కలవరం రేపుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్గఢ్ మందుపాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020–22లో సెక్యూరిటీ క్యాంపులకు 3–7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023–24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020–21తో పోలిస్తే 2022–24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గత ఏడాది కాలంలో ఛత్తీస్గఢ్, ఝూర?ండ్ లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కు పైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్ వోబీ)లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్ది ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

### ఆర్ఐఈల ముప్పు

ఇటీవల కాలంలో 'ఆర్ సీఐఈడీ'ల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ గాజు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్‌తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఆర్ సీఐ ఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే.. దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

### రక్షణ దళాలకు "హై అలర్ట్"

మావోయిస్టుల టీసీవోసీ (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్) సమీపిస్తున్న నేపథ్యంలో.. ఛత్తీస్గఢ్, ఝార్ఖండ్లలో ఐఈడీ దాడుల విషయంలో రక్షణ దళాలకు "హై అలర్ట్" జారీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వేసవిలో అడవి పరిస్థితులను అనుకూలం గా మలచుకుని భద్రతాదళాలపై దాడులు చేసేందుకు మావోయిస్టులు టీసీవోసీ చేపడతారు. "మావోయిస్టులను నిర్మూలించాలన్న టార్గెట్కు అనుగుణంగా బలగాలు పని చేస్తున్నాయి. ముఖ్యంగా బస్తర్‌లోని మారుమూల ప్రాంతాలకూ చొచ్చుకెళ్తున్నాయి. కొత్త క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు..ఆయుధాల కొరతతో మావోయిస్టులు ప్రత్య క్ష దాడులకు వెనుకంజ వేస్తున్నారు. బలగాలకు భారీ నష్టం చేకూర్చే లక్ష్యంతో మందు పాతరల మార్గాన్ని ఎంచుకుంటున్నారు" అని ఓ అధికారి తెలిపారు.

### అమెరికాలో కాల్పులు..

## భారత్‌కు చెందిన తండ్రీ, కుమార్తె మృతి



వర్జీనియా: అమెరికాలో ఇద్దరు భారతీయులపై కాల్పులు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని ఓ డిపార్టుమెంటల్ స్టోర్లో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడే పనిచేస్తున్న భారత్‌కు చెందిన ఊర్మి (24), ఆమె తండ్రి ప్రదీప్ పటేల్ మృతిచెందారు. కాల్పులకు తెగబడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉదయం మద్యం కొనేందుకు స్టోరు వెళ్లిన దుండగుడు ముందురోజు రాత్రి స్టోర్ను ఎందుకు మూసివేశారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. వెంటనే కాల్పులు జరపగా.. ప్రదీప్ పటేల్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన ఊర్మి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచింది. భార్య, కుమార్తెతో కలిసి ఆరేళ్ల క్రితం ప్రదీప్ పటేల్ గుజరాత్ నుంచి అమెరికా వెళ్లినట్లు సమాచారం.

## గాజాలో 50 వేలు దాటిన మరణాలు

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50 వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 113 లక్షల మంది గాయపడినట్లు తెలిపింది. ఇటీవల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వారం వ్యవధిలోనే మళ్లీ దాడులు మొదలుకాగా.. వీటిలో దాదాపు 673 మంది చనిపో యారు. అయితే, మొత్తం మరణించిన వారిలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొ న్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై గాజా ఆరోగ్యశాఖ స్పష్టత ఇవ్వలేదు. అయితే, ఇజ్రాయెల్ మాత్రం దాదాపు 20 వేల మంది మిలిటెంట్లను చంపినట్లు పేర్కొంది. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మళ్లీ దాడులు మొదలు పెట్టిన ఇజ్రాయెల్.. తాజాగా దక్షిణ గాజాపై భీకర దాడులకు పాల్పడుతోంది. శనివారం రాత్రి జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ రాజకీయ నేత సహా పలువురు మహిళలు, చిన్నారులు చనిపోయారు. రఫా నగరాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటికే ఆదేశించింది. దీంతో పాలస్తీనావాసులు తమ సామగ్రిని పట్టుకొని దుమ్ము రోడ్లపై బారులు తీరిన పరిస్థితి కనిపించింది.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి

### - హమాస్ కీలక రాజకీయ నేత హతం



గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. గాజా పట్టీపై ఇజ్రాయెల్ జరిపిన తాజా వైమానిక దాడుల్లో హమాస్ కీలక నేత సహా 19 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐరోపా, కువైట్ ఆస్పత్రి వర్గాలు ధ్రువీకరించాయి. మృతి చెందిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నట్టు పేర్కొన్నాయి. ఖాన్ యూనిస్ సమీపంలో జరిగిన దాడిలో తమ రాజకీయ బ్యూరో సభ్యుడైన సలా బర్దావిల్ మరణించారని హమాస్ స్వయంగా ధ్రువీకరించింది.

ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో హమాస్ గ్రూప్ రాజకీయ కార్యాలయంలో సభ్యుడిగా ఉన్న బర్దావీల్, అతడి భార్య చనిపోయినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది. మిలిటెంట్ సంస్థకు చెందిన మీడియా సలహాదారు తాహెర్ అల్ నోనో సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బర్దావీల్, అతడి భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్ చేసిన క్షిపణి దాడికి గురై చనిపోయినట్లు తెలిపారు. ఇది తమ సంకల్పాన్ని విచ్ఛిన్నం చేయలేదని హమాస్ ఓ ప్రకటనలో పేర్కొంది. మిలిటెంట్ సంస్థకు చెందిన మిలిటరీ ఇంటెలిజెన్స్ అధిపతి ఒసామా తబాష్‌ను తమ బలగాలు హతమార్చాయని టెల్‌అవీవ్ శుక్రవారం ప్రకటించింది.

మరోవైపు యెమెన్‌కు చెందిన హూతీ రెబల్స్ సాయంతో, హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై క్షిపణిని ప్రయోగించారు. దాన్ని ఇజ్రాయెల్ సమర్థంగా కూల్చి వేసింది. క్షిపణిని ప్రయోగించిన సమయంలో ఇజ్రాయెల్‌లో ఎయిర్ రైడ్ సైరన్లు మోగాయి. గత వారం హమాస్‌తో ఇజ్రాయెల్ తన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ముగించింది. ఆ తర్వాత గాజాపై ఆకస్మిక వైమానిక దాడులను ప్రారంభించింది. దీని ఫలితంగా ఆ భూభాగం అంతటా వందలాది మంది పాలస్తీనియన్లు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. ఈ క్రమంలో పాలస్తీనియన్లకు సంఘీభావంగా ఇజ్రాయెల్‌పై హూతీలు తమ దాడులను తిరిగి ప్రారంభించారు.

ఇదిలా ఉండగా హెజ్‌బొల్లా– ఇజ్రాయెల్ మధ్య గత నవంబరులో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందమూ ఉల్లంఘనకు గురైంది. శనివారం లెబనాన్ నుంచి ఆరు రాకెట్లు తమ భూభాగంలోకి దూసుకొచ్చాయని ఐడీఎఫ్ ఆరోపిస్తూ, దక్షిణ లెబనాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ముగ్గురు మృతి చెందారని, 12 మందికి గాయాలయ్యాయని అక్కడి అధికారులు తెలిపారు.

## మేకిన్ అమెరికా అంటోన్న మన ఫార్మా కంపెనీలు



అమెరికా బాస్ డొనాల్డ్ ట్రంప్ 'రెసిప్రోకల్ టారిఫ్స్'(మీరెంత ట్యాక్స్ వేస్తే మేమూ అంతే వేస్తాం) నినాదం పుణ్యమాని భారత ఫార్మా దిగ్గజ కంపెనీలు కొత్త ఆలోచనలు చేస్తున్నాయి. మధ్యేమార్గంగా అమెరికాలోనే సొంత ప్లాంట్స్ పెట్టే 'మేకిన్ అమెరికా' పనుల్ని షురూ చేస్తున్నాయి. ఇప్పటి వరకూ మనదేశంలోనే ఉత్పత్తి చేసిన మందుల్ని అమెరికాకు ఎగుమతి చేస్తూ వచ్చాయి దేశీయ ఫార్మా కంపెనీలు. ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్, ఇంజెక్షన్స్ వంటి ఉత్పత్తులు వీటిలో ముఖ్యమైనవి. అయితే, ఇక మీదట ఇండియాతో పాటు అమెరికాలోనూ మందులు ఉత్పత్తి చేయాలని నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా అక్కడి యూనిట్ల కొనుగోలుపైనా మన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ట్రం ప్ కొత్తగా విధిస్తోన్న టారిఫ్‌లు, కొత్త బెదిరింపులు, ఇతరత్రా ఇబ్బందులు తప్పించుకు నేందుకు 'మేకిన్ అమెరికా' మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఇది భవిష్యత్‌లో లాభదాయ కమనే ఉద్దేశ్యంతో ఉన్నాయి. అమెరికాలో యూనిట్ల కొనుగోలు, నిర్వహణ విషయంలో ఆదిలో ఇబ్బందులు వచ్చినా గోల్డెన్ ఫ్యూచర్ ఉంటుందని నమ్ముతున్నాయి. అరబిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, గ్రాన్యూల్స్ వంటి మన దిగ్గజ ఫార్మా కంపెనీలకు అమెరికాలో ఇప్పటికే యూనిట్లు ఉన్నాయి. ఇప్పుడు నాట్కో ఫార్మా వంటి కంపెనీలు ఈ దిశగా అడు గులు వేస్తున్నాయి. ఇప్పటికే సన్ ఫార్మా 355 మిలియన్ డాలర్లు వెచ్చించి నాస్‌డాక్‌లో నమోదైన చెక్‌పాయింట్ థెరప్యూటిక్స్ అనే సంస్థను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీనివల్ల క్యాన్సర్ మందుల విభాగంలో విస్తరించే అవకాశం సన్ ఫార్మాకు లభిస్తుంది. సింజెన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అమెరికాలో తొలి బయోలాజిక్స్ యూనిట్‌ను కొనుగోలు చేసింది. ఎమెర్జెంట్ బయోసొల్యూషన్స్, అహ్మదాబాద్‌కు చెందిన సెనోరెస్ ఫార్మా వంటి మరిన్ని కంపెనీలు కూడా యూఎస్ లో కొత్తగా ప్లాంట్స్ పెట్టబోతున్నాయి. అయితే, ఫార్మా కంపెనీల తాజా నిర్ణయం మనదేశంలో ఔషధ పరిశ్రమకు కేంద్ర స్థానంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పై ఏమేరకు ప్రభావం ఉంటుందో చూడాలి. మరోవైపు, అమెరికా ఉత్పత్తులపై ఏ దేశం ఎంత దిగుమతి సుంకం విధిస్తే, అంతే మొత్తాన్ని ఆయా దేశాల అదే తరహా ఉత్పత్తులపై విధిస్తామని చెబుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇండియాకు సంబంధించి, ఏప్రిల్ 2న టారిఫ్స్ విషయం ఫైనల్ చేస్తానని ప్రకటించారు. ఇదెలా ఉంటుందోనని భారత పారిశ్రామిక వర్గాలు ఆశక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ముందస్తు ఎన్నికలకు సిద్ధమైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ

### - ఏప్రిల్ 28నే ఎలక్షన్స్ !



ఇటీవల కెనడా ప్రధానిగా పగ్గాలుచేపట్టిన మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు సిద్ధమైనట్లు సమాచారం. ఏప్రిల్ 28న పార్లమెంటు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇవాళ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని ప్రభుత్వవర్గాలు తెలిపాయి. ప్రధాని కార్నీ ఒట్టావా నుంచి బరిలోకి దిగనున్నారు. జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీనితో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా కార్నీని ఎన్నుకున్నారు. కొత్త నాయకత్వం ఏర్పడిన తర్వాత గ్లోబల్ న్యూస్ నిర్వహించిన పోల్ సర్వేల్లో ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. 42 శాతం ఓటర్లు లిబరల్ పార్టీకి మద్దతుగా, 36శాతం మంది కన్జర్వేటర్లకు అనుకూలంగా ఉన్నారు. 48 శాతం ప్రజలు మార్క్ కార్నీ నాయకత్వాన్ని ఆమోదించగా, 30 శాతం వ్యతిరేకిస్తున్నట్లు సర్వేల్లో వెల్లడైంది.

# అక్కడ స్థిరపడితే రూ.92 లక్షల నజరానా!

### - ఇటలీకి చెందిన ఓ ప్రాంతం బంపర్ ఆఫర్

ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సకల సౌకర్యాలు ఉండటంతో అనేక మంది నగరాల్లో స్థిరపడేందుకే మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలోనే ఇటలీకి చెందిన ఓ ప్రాంతం బంపర్ ఆఫర్ ఇచ్చింది. తమ గ్రామాల్లో స్థిరపడే వారికి రూ. లక్షల నజరానా ఇస్తామని ప్రకటన చేసింది. అయితే, ఇటలీ వాసులు, విదేశాల్లో ఉన్న ఇటాలియన్లకు మాత్రమే ఈ ఆఫర్ అని చెప్పింది. ఉత్తర ఇటలీలో ట్రెంటినో ప్రావిన్సు అద్భుతమైన పర్వత ప్రాంతం. అయితే, ఇక్కడి ప్రజలు పట్టణాలకు వెళ్లిపోతుండటంతో గ్రామాలు బోసిపోతున్నాయి. దాదాపు 33 ప్రాంతాలు ఈ ముప్పును ఎదుర్కొంటున్నట్లు అధికారులు గుర్తించారు. జనాభాను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ఓ ప్రాజెక్టు చేపట్టారు. 5వేల కంటే తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకొని బడ్జెట్లో కూడా కేటాయింపులు చేశారు. మరికొన్ని వారాల్లోనే ఈ ప్రాజెక్టు తుది ఆమోదం పొందే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### కండీషన్స్ అప్లై

ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడే వారికి లక్ష యూరోలను (సుమారు రూ. 82 లక్షలు) గ్రాంట్‌గా ప్రకటించారు.



వీటిలో 80 వేల యూరోలు (రూ.74 లక్షలు) ఇంటి పునరుద్ధరణకు కాగా.. మరో 20 వేల యూరోలు (రూ.18 లక్షలు) ప్రాపర్టీ కొనుగోలు కోసం ఇవ్వనున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఓ కండిషన్ విధించారు. ఇది కేవలం ఇటలీ వాసులతోపాటు విదేశాల్లో ఉన్న ఇటాలియన్లకు మాత్రమేనని పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ లబ్ధిపొందే వారు పదేళ్లపాటు ఇక్కడే నివాసం ఉండాలి. లేదా అన్నేళ్ల పాటు దానిని రెంటుకు ఇచ్చుకోవచ్చు. ఒకవేళ ఇందులో విఫలమైతే ఆ గ్రాంట్ అంతా వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుంది. స్థానికంగా జనావాసాలను పునరుద్ధరించడంతోపాటు వారి మధ్య ఐకమత్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. జనాభా రేటు తక్కువగా ఉన్న దేశాల జాబితాలో ఇటలీ కూడా ఉంది. ముఖ్యంగా పనిచేసే సామర్థ్యం ఉన్న వయసు వారి సంఖ్య 2040 నాటికి 18 శాతం తగ్గవచ్చని నివేదికలు చెబుతున్నాయి. దేశంలో 100 ఏళ్లు పైబడినవారి సంఖ్య 2014లో 17వేలు ఉంటే 2024లో ఈ సంఖ్య 22 వేలకు పెరిగిందని ఇటలీ జనగణన విభాగం వెల్లడించింది. స్థానికంగా నివాసం ఉండేందుకు ముందుకొచ్చే వారికి నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం ఇటలీలో కొత్తేం కాదు. సెంట్రల్ ఇటలీ ఆబ్రుజోలో ఉన్న పెన్నే అనే పట్టణం కూడా ఇటీవల ఇటువంటి ప్రకటన చేసింది. పాడుబడిన ఇళ్లను ఒక యూరో లేదా అంతకంటే తక్కువకే విక్రయిస్తామని ప్రకటించింది. ఏళ్ల క్రితం కొందరు వలస వెళ్లడంతో అనేక భవనాలు ఖాళీగా ఉన్నాయని స్థానిక మేయర్ తెలిపారు.





## ఇషాన్ కిషన్ శతకం..

# ఎస్ఆర్‌హెచ్‌కు అదిరిపోయే ఆరంభం!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ శుభారంభం చేసింది. గత సీజన్ ఫామ్‌ను కొనసాగిస్తూ విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టి కరిపించింది. ఆదివారం ఉప్పల్ వేదికగా సిక్సర్ల వర్షం కురిసిన హై స్కోరింగ్ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ 44 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. సన్‌రైజర్స్ పరుగుల విధ్వంసంతో ఈ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 106 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 67) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. నితీష్ కుమార్ రెడ్డి(15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), హెన్రీచ్ క్లాసెన్(14 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 34)దూకుడుగా ఆడారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో తీక్షణ(2/52) రెండు వికెట్లు తీయగా.. తుషార్ దేశ్‌పాండే(3/38) మూడు వికెట్లు పడగొట్టాడు. సందీప్ శర్మ(1/51) ఒక వికెట్ తీసాడు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో మొత్తం 34 ఫోర్లు, 12 సిక్సర్లు నమోదయ్యాయి.

ఐపీఎల్ చరిత్రలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇది రెండో అత్యధిక స్కోర్. గత సీజన్‌లో ఆర్‌సీబీతో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ 287 పరుగులు చేసింది. ప్రస్తుతానికి ఐపీఎల్‌లో ఇదే అత్యధిక స్కోర్‌గా కొనసాగుతోంది.

అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఇంపాక్ట్ ప్లేయర్ సంజూ శాంసన్ (37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 66), ధ్రువ్ జురెల్(35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. చివర్లో షిమ్రాన్ హెట్‌మైర్ (23 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 34 నాటౌట్) దూకుడుగా ఆడినా.. సాధించాల్సిన లక్ష్యం ఎక్కువగా ఉండటంతో ఫలితం లేకపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో సిమర్జిత్ సింగ్, హర్షల్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు, 18 సిక్సర్లు నమోదయ్యాయి.

# చరిత్ర సృష్టించిన ఇషాన్ కిషన్!

***ఎస్ఆర్‌హెచ్ తరఫున సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడు***

సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున శతకం సాధించిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ సెంచరీ సాధించడం విశేషం. రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 106 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగి ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్‌లోనూ అతనికి ఇదే తొలి సెంచరీ. విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడిన ఇషాన్ కిషన్.. 11 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరవిహారం చేశాడు. 25 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అతను.. మరో 20 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఇప్పటి వరకు విదేశీ ఆటగాళ్లు మాత్రమే శతకాలు సాధించారు. ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్, హెన్రీచ్ క్లాసెన్, జానీ బెయిర్ స్టో, హ్యారీ బ్రూక్‌లు మాత్రమే శతకాలు నమోదు చేశారు. తాజాగా ఈ జాబితాలోకి ఇషాన్ కిషన్ ఎంట్రీ ఇచ్చాడు.

రూ. 11.25 కోట్లతో..

ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో ఇషాన్ కిషన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఈ డబ్బులకు తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ న్యాయం చేశాడు. అతనికి ఇది మూడో ఫ్రాంచైజీ. గుజరాత్ లయన్స్ తరఫున 2016లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇషాన్ కిషన్.. 2017 వరకు ఆ జట్టులో కొనసాగాడు. 2018లో ముంబై ఇండియన్స్‌లోకి వెళ్లిన అతను.. 2024 వరకు ఆ జట్టులోనే కొనసాగాడు.

అద్భుత ప్రదర్శనతో 2021లోనే టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన ఇషాన్ కిషన్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. కానీ అతనికి అవకాశాలు పెద్దగా రాలేదు. 2023లో సౌతాఫ్రికా పర్యటన నుంచి మధ్యలోనే తప్పుకున్న ఇషాన్ కిషన్.. మళ్లీ భారత జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కూడా కోల్పోయాడు. దేశవాళీ క్రికెట్‌లో కొనసాగిన అతను ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లోనే అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.



# ముంబై ఇండియన్స్‌పై సీఎస్‌కే సునాయాస విజయం!

***- అర్ధ శతకాలతో రాణించిన రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్***

*ఐపీఎల్ 2025 సీజన్‌ను చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఘనంగా ప్రారంభించింది. ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన సీఎస్‌కే 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మరోవైపు ముంబై ఇండియన్స్ తమకు అలవాటైన రీతిలోనే మరోసారి తొలి మ్యాచ్‌ను దేవుడికి ఇచ్చేసింది. గత 13 ఏళ్లుగా ముంబై ఇండియన్స్ ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్‌లో విజయం సాధించకపోవటం విశేషం.*

*ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులే చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29), తిలక్ వర్మ(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31)టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో దీపక్ చాహర్(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ అహ్మద్(4/14) నాలుగు వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్(3/29) మూడు వికెట్లు పడగొట్టాడు. నాథన్ ఎల్లిస్, రవిచంద్రన్ అశ్విన్‌కు చెరో వికెట్ దక్కింది.*

*అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సీఎస్‌కే 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53), రచిన్ రవీంద్ర (44 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో విఘ్నేష్ పుతుర్ (3/32) మూడు వికెట్లు తీయగా.. దీపక్ చాహర్, విల్ జాక్స్ ఓ వికెట్ పడగొట్టాడు.*



# కళ్లు చెదిరే స్టంపౌట్‌తో మలుపు తిప్పిన ధోనీ!

ఐపీఎల్ 2025 సీజన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) బౌలర్లు ఘనంగా ప్రారంభించారు. ముంబై ఇండియన్స్‌తో చెపాక్ మైదానం వేదికగా ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చారు. నూర్ అహ్మద్(4/14) అద్భుతంగా బౌలింగ్ చేయటంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులు మాత్రమే చేసింది. తిలక్ వర్మతో కలిసి ఆచితూచి ఆడుతున్న సూర్యకుమార్ యాదవ్‌ను ధోనీ కళ్లు చెదిరే స్టంపింగ్‌తో పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. రెప్పపాటు సమయంలోనే ధోనీ ఈ స్టంపౌట్ చేయడం విశేషం. ధోనీ స్టంపింగ్ వేగానికి సూర్య సైతం బిత్తరపోయాడు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ రోహిత్ శర్మ.. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే డకౌటయ్యాడు. తన మరుసటి ఓవర్‌లో ర్యాన్ రికెల్టన్ (13)ను ఖలీల్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. విల్ జాక్స్(11)ను అశ్విన్ ఔట్ చేయడంతో 36 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ముంబై పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ జట్టును ఆదుకున్నారు. ఆచితూచి ఆడిన ఈ జోడీ.. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. 51 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని నూర్ అహ్మద్ విడదీసాడు. ధోనీ కళ్లు చెదిరే స్టంపింగ్‌తో సూర్యను పెవిలియన్ చేర్చాడు. 0.12 సెకన్ల సమయంలోనే ధోనీ ఈ స్టంపౌట్ చేయడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

**దీపక్ చాహర్ మెరుపులు..**

ఆ తర్వాత ముంబై వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవటంతో స్కోరు వేగం మందగించింది. రాబిన్ మింజ్(3), నమన్ ధిర్(17), మిచెల్ సాంట్నర్(11), ట్రెంట్ బౌల్ట్(1) స్వల్ప స్కోర్లకే అవుటయ్యారు. దీపక్ చాహర్ 2 భారీ సిక్స్‌లతో జట్టుకు 155 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ అందించాడు.

చైతన్య రథం సినిమా

సోమవారం 24 మార్చి 2025 12



# జపాన్‌లో సందడికి సిద్ధమవుతున్న దేవర

జపాన్ లో కూడా 'దేవర: పార్ట్ 1' సందడి చేయబోతుంది. ఈ క్రమంలో జపాన్ లో తన సినిమా ప్రమోషన్ కోసం జూనియర్ ఎన్టీఆర్ జపాన్ కు వెళ్లారు. 28న రెగ్యులర్, ఐమాక్స్ ఫార్మాట్‌లలో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తన భార్య ప్రణీతతో కలిసి ఎన్టీఆర్ ఈ ఉదయం బెంగళూరు విమానాశ్రయంలో జపాన్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి అభిమానులతో కలిసి సినిమాని చూడబోతున్నారు. మొత్తానికి ఈ పర్యటనలో ఎన్టీఆర్ స్పీచ్‌లు, అక్కడి ప్రేక్షకులతో గడిపే ఎన్టీఆర్ ప్రత్యేక క్షణాల కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఏది ఏమైనా ఇండియన్ సినిమా గ్లోబలైజ్ అయిపోయింది. వరల్డ్ వైడ్ గా ఇండియన్ సినిమాకి ఫ్యాన్స్ పెరిగిపోవడంతో పాటు కోట్లు కాసులు కురిపించే విధంగా మార్కెట్ భారీ స్థాయిలో బిల్డ్ అయిపోయింది. అలాగే, ఓవర్సీస్ మార్కెట్ కూడా ఇండియన్ సినిమాకి పెద్ద బలంగా మారింది. ముఖ్యంగా అమెరికా జపాన్ రష్యాలో కొత్త మార్కెట్ ఓపెన్ అయ్యి ఓవర్సీస్ కలెక్షన్లలో మేజర్ రోల్ ప్లే చేస్తున్నాయి. అందుకే, మన హీరోలు కూడా ఓవర్సీస్ అండ్ జపాన్ మార్కెట్ మీద కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే దేవర పార్ట్ 1 జపాన్ లో రిలీజ్ కాబోతుంది. కాగా ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో షైన్ టామ్ చాకో, ప్రకాష్ రాజ్ లతో పాటు శ్రీకాంత్ తదితరులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

బ్లో అప్

అనిఖా సురేంద్రన్



# 9వ రోజుకి రూ.46.80కోట్లతో దూసుకుపోతున్న 'కోర్ట్'




న్యాచురల్ స్టార్ నాని ప్రొడక్షన్ హౌస్ వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై తెరకెక్కిన మూవీ 'కోర్ట్'– స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ఈ సినిమాలో ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి, శివాజీ, సాయి కుమార్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమా థియేటర్లలో విడుదలై 9 రోజులు అవుతున్నా, ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబడుతోంది, ప్రపంచవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 46. 80 కోట్లు వసూలు చేసింది. ముఖ్యంగా 9వ రోజు గ్రాస్ రూ. 4. 50 కోట్ల కలెక్షన్లు వసూలు చేసింది.

నిన్న ఆదివారం కావడంతో కోర్ట్ కి కలెక్షన్స్ పెరిగాయి. ఐతే, ఇక ఈ రోజు నుంచి వర్కింగ్ డేస్ కావడంతో.. మరి ఈ సోమవారం నుంచి ఏ రేంజ్ కలెక్షన్స్ ను సాధిస్తోందో చూడాలి. మొత్తానికి కోర్ట్, బాక్సాఫీస్ దగ్గర అద్భుత విజయాన్ని సాధించింది. మొత్తమ్మీద ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. అలాగే యూఎస్ లో కూడా 9 లక్షల డాలర్స్ మార్క్ ని క్రాస్ చేసిన ఈ చిత్రం నెక్స్ట్ 1 మిలియన్ చేరుకోబోతుంది.



# ఊహకందని ప్లానింగ్స్‌తో "అఖండ 2"!

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం డాకు మహారాజ్ తో సెన్సేషనల్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత బాలయ్య నుంచి రాబోతున్న అవైటెడ్ చిత్రమే "అఖండ 2 తాండవం". దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రంపై సాలిడ్ అంచనాలు నెలకొన్నాయి.

అఖండ మొదటి భాగమే ఎంతో గ్రాండ్ గా ప్లాన్ చేయగా ఇపుడు అఖండ 2 పై మరిన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు వినిపిస్తున్నాయి. దీనితో పార్ట్ 2 కోసం మాత్రం ఆడియెన్స్, అభిమానులు ఊహించని లెవెల్ ప్లానింగ్స్ ని బోయపాటి చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మెయిన్ గా సినిమా కోసం బోయపాటి భారీ సెట్టింగ్స్ ని వేయించారట.

అంతే కాకుండా లాస్ట్ సినిమా ఇంటర్వెల్ బ్యాంగ్ లో ఉన్నట్టుగానే పరమ శివుని భారీ విగ్రహం లానే పార్ట్ 2కి దానికి మించిన పవర్ఫుల్ సెట్టింగ్ ని రెడీ చేయించినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈసారి పార్ట్ 2 తాండవం మాత్రం మామూలుగా ఉందని సినీ వర్గాల్లో టాక్. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా 14 రీల్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# నితిన్ కోసం డేవిడ్ వార్నర్ !



వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ శ్రీలీల జంటగా నటిస్తున్న సినిమా రాబిన్ హుడ్. 28న ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే, ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు ఈ సినిమాకి ప్రేక్షకుల్లో భారీ బజ్ క్రియేట్ అయింది. ఇప్పుడు ఆ బజ్ ని మరింతగా పెంచుతూ, ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్స్ లోకి అడుగుపెడుతున్నాడు. డేవిడ్ వార్నర్ పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా గోప్యంగా ఉంచినప్పటికీ, ఈ సినిమాను ప్రమోట్ చేయడానికి వార్నర్ హైదరాబాద్ కు చేరుకున్నాడు. వెంకీ కుడుముల వార్నర్ కు హృదయపూర్వక స్వాగతం పలికాడు.

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ట్రైలర్ లాంచ్ హెచ్ఐసిసి నోవాటెల్ హైదరాబాద్‌లో ఆదివారం విడుదల చేశారు. మొత్తానికి ఈ చిత్రం కోసం అభిమానులు చాలా ఆసక్తిగా కూడా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి వస్తున్న ప్రమోషన్స్ సహా కంటెంట్ మంచి హిట్ కూడా అయ్యాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు.

# మరో రొమాంటిక్ సినిమాతో అఖిల్



అక్కినేని అఖిల్‌కు పరిచయం అక్కర్లేదు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి వచ్చి హీరోగా మారాడు. 'హలో' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న అఖిల్ పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. కానీ 2023లో ఆయన నటించిన 'ఏజెంట్' భారీ డిజాస్టర్‌గా నిలువడంతో అఖిల్ ఫేమ్‌పై తీవ్ర ప్రభావం పడింది. స్టార్ హీరో నాగార్జున కొడుకు అయినప్పటికీ పెద్దగా ఫేమ్ సంపాదించుకోలేకపోయాడు. ఇక 'ఏజెంట్' తర్వాత రెండేళ్లపాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం 'లెనిన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మురళీ కృష్ణ అబ్బూర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

అయితే ఇందులో అఖిల్ సరసన క్రేజీ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అక్కినేని అభిమానుల ఆనందానికి కారణం అవుతుంది. అఖిల్ 'లెనిన్' విడుదల కాకముందే మరో రొమాంటిక్ సినిమాతో రాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇది రొమాంటిక్ చిత్రంగా రాబోతుండగా.. కొత్త డైరెక్టర్ నందు దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇదే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన వారు ఈ కాంబో అస్సలు ఊహించలేదని అంటున్నారు. అఖిల్ పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఇటీవల నాగార్జున అఖిల్, జైనబ్ల నిశ్చితార్థం జరిపించిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు షేర్ చేస్తూ నాగార్జున అధికారిక ప్రకటన చేశారు. అయితే వీరి పెళ్లి డేట్ మాత్రం అనౌన్స్ చేయలేదు. దీంతో అంతా అఖిల్ పెళ్లి గురించి వెయిట్ చేస్తున్నారు.